

## Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com




(మొదటిపేజీ తరువాయి) క్రైస్తవులుగా మీరెటువంటి కోవకు చెందినవారోయని మీకై మీరే ఆలోచించుకోవాలి. గతించిన రోజుల్ని, అప్పటి అమాయకపు బోధల్ని, దేవుని జ్ఞానాన్ని వివేకంతో అర్ధం చేసుకోలేని వారి మాటల్ని బట్టి ఇప్పటి మన జీవితాలు క్రీస్తులో కొనసాగరాదు. ఏది దేవుని దృష్టిలో నిజం? ఏది అబద్ధం. అని పరిశుద్ధ గ్రంథంను పరిశీలిస్తూ గ్రహించాలి. దేవుని దృష్టిలో అది అబద్ధమైతే ఇప్పటి వరకు మనం ఎన్నాళ్లు అనుసరించినా విడిచి పెట్టుటకు సంకోచించరాదు. ఇన్నాళ్ళు ఇలాగే చేసాంకదా ఇప్పుడు మారుటెందుకు అనే ఆలోచనే రాకూడదు. ఎందుకంటే మనం చిన్నప్పుడు చూచినవి ఇప్పుడలాగేలేవు. ప్రతి వస్తువూ దినదినం మార్పు చెందుతూ నూతన పోకడలకు పోతుంది. వాటిని ఇష్టపడుతూ మనం వాడుతున్నాం. దేవుని వాక్యం మాత్రం నిజం తెలిసిన తర్వాతైనా మారుటకు ఇష్టపడాలి కదా! జీవనంలో అనేక మార్పులకు నూతనత్వానికి ఇష్టపడిన మీరు నా వాక్యం విషయంలో కొత్తకొత్త విషయాలు బయల్పరుస్తుంటే మారరా? అని దేవుడు ప్రశ్నిస్తే జవాబుండాలి కదా. కాబట్టి లేఖనాల్లో అనేక ఆధ్యాత్మిక మర్మాలు అవసరాన్ని బట్టి దేవుడు బయల్పరుస్తుంటారని గ్రహించాలి. వాటిని విభేదించక, చెప్పినవారు చిన్నవారని, పనికిమాలిన వారని సంకోచించక లేఖనాలతో సరిచూడాలి. అవి నిజమైతే వెంటనే బ్రతుకుల్లోను, బోధల్లోను లేఖనానుకూలంగా మార్పుకు చోటివ్వాలి. అట్టివారే లోకంలో క్రీస్తుకు మహిమగా జీవించగలరు. తమ కుటుంబాలతో సహా ప్రభువైన యేసుక్రీస్తును మహిమపరచగలరు. అట్టివారి ప్రతిపాపము అనుక్షణం యేసురక్తంతో కడుగబడి పవిత్రపరచబడుతుందని గ్రహించాలి. ఇది లేఖనసత్యం. 'క్రైస్తవులందరు ఆచారములను పాటించక ప్రతిక్షణం ప్రభువునందు ఆనందించాలి'. దేవుని దృష్టిలో అంతా సమానమే. ఆయనకు ఎటువంటి పక్షపాతము లేదు. అందరూ ఆయనకు సమానులే. చాలామంది ఒక రోజు మంచిదని ఇంకొక రోజు చెడ్డదని భావిస్తుంటారు. మానవులకు ఆచార వ్యవహారాలు ఎక్కువైపోతాయని 'భవిష్యత్తు ఎరిగిన దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు పుట్టిన దినం, మరణించిన దినం, మరణాన్ని జయించి తిరిగి లేచిన దినం లోక చరిత్రలో మరుగుచేసినట్లు గ్రహించగలం'. వాటిని చరిత్రకారులతోగాని, ఆనాటి పరిశుద్ధ గ్రంథం వ్రాసిన వారితో గాని వ్రాయిస్తే ఈ లోకం ఆయన్ను ఆ మూడుదినాలే మహాఘనపర్చేది. అవి వ్రాయించకపోయినా ఇంతగా ఘనపరుస్తుంటే అవి వ్రాయిస్తే ఇంకెంత ఘనపర్చేదో ఆలోచిస్తేనే భయమేస్తుంది. క్రైస్తవులు 'దినములు' పాటించరాదు.

**మీరు దినములను మాసములను ఉత్సవ కాలములను సంవత్సరములను ఆచరించు చున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్ధమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను. ★**

పైలేఖనం క్రీ.శ. మొదటి శతాబ్ధంలోనే వ్రాయబడింది. మనం ఇప్పటికి అలాగే చేస్తే లేఖనాలను గౌరవించినట్లా? ఆగౌరవించినట్లా? ఆలోచించాలి. మనం లోకాన యేసు క్రీస్తుకు సాక్షులంగా కనబడాలి. ఆయన సర్వలోకులను వారి పాపాల నుండి రక్షించుటకు చిందించిన తన పరిశుద్ధ రక్తం యొక్క విశిష్టతను ప్రకటించాలి. యేసుక్రీస్తు కోరిన కోరిక అదే! ఆ కోరికను మనం బ్రతుకులలో నెరవేర్చితిమా మనం క్రీస్తువారమే!

**మనమును బాలురమైయున్నప్పుడు లోకసంబంధమై మూలపాఠములకు లోబడి దాసులమైయుంటిమి. ★**

ఇప్పుడైతే మనం బాలురము కాక క్రీస్తునెరిగి ఆయన మార్గాన్ని అనుసరించువారము. మన కుటుంబాల్ని ఆయనలో పెంచుతున్నవారము. కాబట్టి ఆయనచేసిన 'మహాఘనకార్యం' అనగా 'చిందించిన పరిశుద్ధరక్తం' యొక్క గొప్పతనాన్ని, దాని అవసరతను, ఎరుగని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు మన కుటుంబం యావత్తూ శ్రమించాలి.ఎవో కొన్ని దినాలు నామకార్ధంగా గాక 'ప్రతి దినం' ఆ రక్తం యొక్క శ్రేష్టతను లోకానికి తెలియజెప్పాలి. అట్టివారే **సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు.** అన్న దేవుని మాటను తమ బ్రతుకున నెరవేర్చుకోగలరు. అందు మనమున్నందుకు 'దేవునికి స్తోత్రము'.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

# మంత్ర తంత్ర గారడీ విద్యలతో భ్రమపరిచే...

(మొదటిపేజీ తరువాయి)

◆ మంత్ర తంత్ర గారడీ విద్యలపై వచ్చిన కథనాల్లో 'క్రైస్తవనాడు' చెప్పిన వరుసలోనే ఆ యా బోధకుల్లో కొందరి బండారాన్ని బట్టబయలు చేసాయి క్రైస్తవేతర న్యూస్ చానళ్లు!!!

వాక్యానుసారంగానే దేవోగ్రత వారిపై వచ్చిందని ఈ సంగతులనెరిగినవారు 'క్రైస్తవనాడు' రాతల్ని మరనేకులతో పంచుకొంటున్నారని తెలుస్తోంది.

ఇంతకూ వాక్యం ఏమంటోంది? ముందుగా తమ వారే తప్పుల్ని ఖండించాలి.. అలా ప్రవర్తించేవారిని హెచ్చరించాలి. వారు వింటే దైవానుగ్రహపాత్రులవుతారు. లేకుంటే దేవుని తీర్పువల్ల దైవోగ్రతకు అట్టివారందరూ పాత్రులవుతారు. అయితే దేవుడు దీర్ఘశాంతుడని రాయబడింది. కాని, శాశ్వత శాంతుడు కాదని ఎరగాలని 'క్రైస్తవనాడు' చాలా సార్లు చెప్పింది. దేవుని దీర్ఘశాంతం కచ్చితంగా రెండేండ్లు ఉన్నట్లు.. ఆ తర్వాత ఆ శాంతానికి బదులు దేవుని కోపం రగులుకొందని, దుర్బోధకుల విషయాలు క్రైస్తవేతర మీడియాల ద్వారా బయటకొచ్చి ఆ కోపాగ్నికే తగులబడ్డాయని అనుకుంటున్నారు దేవుని వాక్యాసారాంశాన్ని ఎరిగినవారు. 'క్రైస్తవనాడు' ద్వారా నవంబర్ క్రీ.శ.2014 నుంచి క్రీ.శ. 2015 మార్చివరకు హెచ్చరికలు, తద్వారా జరిగిన పరిణామాలు బేరీజు వేసి చూస్తుంటే.. ఇదంతా దేవుని చిత్తానుసారంగానే జరుగుతున్నట్లు సుళువుగానే గ్రహించవచ్చున్నది ఈ సంగతులను ఎరిగిన పలువురు చర్చించుకొంటున్నట్లూ వింటున్నాం. 'క్రైస్తవనాడు' రాతలు ఎంత బలీయమైనవోనన్నది ఎరగాలని హితవు పలుకుతున్నారెందరో! వారందరికి మా వందనాలు.

క్రైస్తవంలో రకరకాల దుర్బోధలు మాత్రమేగాక మంత్రతంత్ర గారడీ విద్యలకు కాలం చెల్లినట్లేనన్నది ఇప్పుడు జరుగుతున్న సంగతులనుబట్టి గ్రహించగలం. ఇకపైనైనా బోధకులు కేవలం వాక్యానుసారంగానే తమతమ పరిచర్యలు జరిగించాలని అందరూ ఆశిస్తున్నారు. దేవుని నామం దూషించబడేందుకు ఎవరూ కారకులు కాకుండేట్లు చూసుకోవాల్సిన అవసరము అందరిపైనా ఉంది. వాక్యమే (యేసే) మన హృదయాల్లో నిండాలి.. తద్వారా ఇహ పరముల్లో మన బతుకులు పండాలి అని హితవు పలుకుతున్నారు అనుభవజ్ఞులైన పెద్దలు. హితోక్తులు వినుట శ్రేయస్కరం! ఏమంటారు? గారడీ విద్యలతో భ్రమపరచే కొందరి వంతు ఇంకా మిగిలేఉంది.. తస్మాత్ జాగ్రత!

**- బ్రదర్ వైకెయార్,** హోలీ బైబ్లిసిస్ట్

## చాకిరేవు

-ఎడిటర్

# మీటింగులు, ప్రార్థనా కూటములు, సువార్త సభలు.. ఇలా పేరేదైతేనేం? వాటి అనంతరం జరిగేదేంటి?


● డాక్టర్లకుమల్లే వచ్చే విశ్వాసుల్ని వారికున్న రోగాల్ని గురించి ప్రసంగీకులు అడగడమేంటి? వీరేమైనా డాక్టర్లా?!

పరిశుద్ధ గ్రంథంలో ఏలా ఉంది? పేతురు ప్రసంగం అయిన వెంటనే బాప్తిస్మాలు పొందారు వేలాదిగా అనే


బ్రదర్ శ్యామ్ కిషోర్, హైద్రాబాద్


బ్రదర్ పాస్టర్ ప్రవీణ్, బెల్లంపల్లి


డా. థామస్, రాజమండ్రి


బ్రదర్ పి.ఐజక్, హైద్రాబాద్



బ్రదర్ ప్రదీప్ కుమార్, విజయవాడ

కదా ఉంది. మరి సోకాల్ బోధకులు (డాక్టర్లు) ఆ యా కూటముల, సభల.. తర్వాత బాప్తిస్మాలు ఇచ్చిన దాఖలాలు ఏమైనా ఎక్కడైనా ఉన్నాయా? ఆలోచించాలి.!

అలా ఉండవన్నది మీలో అనేకుల అభిప్రాయమైతే...! విశాఖలో ప్రతియేటా సెప్టెంబర్, అక్టోబర్లో పాస్టర్ పరమానందం కుటుంబీకుల ద్వారా జరుపబడుతున్న 'విమోచన పండుగలు (రక్షణ సభలు)' అనంతరం వందల మంది బాప్తిస్మాలు పొందడం చూడొచ్చు. 'క్రైస్తవనాడు' వాటిని ప్రచురిస్తునే ఉంది. విశ్వాసులారా! ఇప్పుడైనా ఆలోచించండి. యేసు సర్వలోకానికి వెళ్లి మనల్ని చేయమన్నది సువార్త. దాన్ని నమ్మితే రక్షణ పొందుతారు.. బాప్తిస్మం పొందుతారని పరిశుద్ధ గ్రంథం ఖరాఖండిగా తెలుపుటను మీరు చదువలేదా? లేక గ్రుడ్డిగా సేవకుల ముసుగులో అక్రమార్జనపరుల మాటల గారఢీలలోపడిపోతున్నారా? నమ్మి బాప్తిస్మాలు పొందిన వారి(అందరి)వల్ల సూచక క్రియలు జరుగుతాయి. వారిని స్వస్థతలు వెంబడిస్తాయని పరిశుద్ధ గ్రంథమిస్తున్న భరోసాను కనీసం ఇకపైనైనా గుర్తించండి. ఇప్పటికే క్రైస్తవానికి చెప్పరానంత నష్టం కలిగింది అలాంటి వారి మాయలు, మోసాలు టక్కుటమార విద్యలవల్ల. ఆ మోసాలకు వాక్యానుసారంగా చెల్లుచీటి ఇచ్చేద్దాం. వాక్యమే నిత్యము నిలిచి ఉండేది. అలాగే క్రైస్తవ 'నాయకుల' ముసుగేసుకుని దోచుకుంటున్న దొంగల్నీ గుర్తించండి. వారిలో అత్యధికులకు వాక్యమేమంటోందో తెలియదు. వాక్యంతో వారికి పనే ఉండదు. వారికుండే పనల్లా.. మేము మీకు అండ, వాళ్లు, వీళ్ళు మాకు తెలుసు, మీ చర్చిలను కూలదోయనీయం, ప్రభుత్వంలో మీరేది పొందాలనుకున్నా మమ్మల్నే ఆశ్రయించండి, మేము కోర్టుల ద్వారా నిరంతరం పోరాడుతుంటాం అన్న సోది కబుర్లే చెబుతుంటారు. అందుకు మీరు సహకరించండని పాస్టర్ల దగ్గరా విశ్వాసుల దగ్గరా సొమ్ములు దండడమే వారికున్న పని. కావాలంటే మీరు పరీక్షించి చూడండి.. తెలిసిపోతుంది!


పాస్టర్ పరమానందం

యేసే రక్షకుడు. మన బతుకులకు ఏ సమయాన ఏదవసరమో ఆయనెరుగును. ఎరిగిన యేసు తప్పక ఇవ్వసమర్థుడు. కాబట్టే మీ చింత యావత్తూ అంటే 'అంతా' ఆయనపైనే వేయండన్నది పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుడు మనకిస్తున్న భరోసా. మన చింత ఆయన మీద తప్ప ఇలాంటి దోచుకునే 'నాయకులు (?)' మీద కాదని అనేకమంది వాక్యమెరిగిన వారు చెబుతున్న మాటలను, అందున్న బాధను మీకిలా తెలుపుతున్నా.




# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

బ్రదర్ వైకెయార్...
...సంచలనాత్మక వివరణ
వచ్చే 'క్రైస్తవనాడు'లో

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## ఇంత నిర్లజ్జగా.. సమర్థింపా?!

క్రైస్తవ సమాజంలో ఈమధ్యకాలంలో బయటపడుతున్న విషయాలవల్ల యేసు నామం ఎంతగా దూషింపబడుతోందో నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. మీవల్ల నానామం అన్యజనుల మధ్య దూషింపబడుతుందని తాను శరీరధారిగా ఉన్నప్పుడే యేసు చెప్పారు. ఆయన నామానికి అటువంటి పరిస్థితి దాపురించకుండేట్లు మనముండాలనే నాడాయన మనల్ని ఆ మాట ద్వారా హెచ్చరించారు. అది ఎరిగి తమ జీవనాన్ని భయభక్తులతో ఇహమందు గడుపుటయే ఆయన పేరు పెట్టుకున్న వారందరికి ఉండాల్సిన లక్షణం. దాన్ని తోసిరాజని నేడు చాలా చోట్ల సేవకుల ముసుగులో చేస్తున్న 'అక్రమాలు' అన్నీ ఇన్నని చెప్పనలవి కాకున్నాయి.

తాము వెళ్తున్న స్థలాల్లో బోధలు వింటున్న విశ్వాసులేమైనా చదువులేనోళ్లా అంటే కాదనే చెప్పొచ్చు. ఉన్నత చదువులేగాక ఉన్నతోద్యోగాలు, వ్యాపారాలు చేసేవారూ అందుంటారు. లోకాన ప్రముఖులుగా గుర్తించబడిన వారూ ఉంటుంటారు. అయినా తమకు బోధించే బోధకుల అక్రమాలు, జుగుప్సాకర చేష్టలు బట్టబయలైనా వారికేం పట్టదు. అదీగాక నిర్లజ్జగా అట్టి బోధకుల్ని సమర్థించేందుకు తెగబడ్డానికీ వెనుకంజ వేయకపోవడం అక్కడక్కడా చూస్తున్నాం, వింటున్నాం. అలా అత్యంత క్రూరమైన స్వభావం గలిగినవారే చేయగలరు. అలాంటి విశ్వాసులు యేసు నామానికి జరిగే నష్టాన్ని ఏమాత్రం పట్టించుకోని కోవకే చెందుతారు. యేసు నామానికేమైతే మాందుకు తమ బోధకుల నామం మాత్రం దూషణపాలు కాకూడదన్న చందాన వ్యవహరిస్తారు. ఇది కడు దౌర్భాగ్యం. అలాంటివారసలు యేసుకి ఏనాటికీ విశ్వాసులు కారు.. కాలేరు. వారు తమ బోధకులకి ఫాలోవర్సు మాత్రమే. ఓ రకంగా చెప్పాలంటే.. సినీయాక్టర్లకున్న పిచ్చి అభిమానుల్లాంటోళ్లు! వారలా మారడానికి కారణం – వారికి బోధించే సోదంతా పరిశుద్ధ గ్రంథానికి ఏమాత్రం సంబంధంలేనిదే. అందుకే దైవ వాక్యమేముంటుంది? దాని భావమేంటన్నది ఏకోశానా ఎరుగని వారిగానే వారు కనిపిస్తుంటారు. ఎన్నేళ్లైనా వారందరిదీ వాక్యంలో అదే స్థితి. అందుక్కారణం – వారికి బోధించేట్లు నటిస్తూ సొమ్ములు కొల్లగొడుతున్న వారి బోధకులే. వారు గొర్రెచర్మం కప్పుకున్న తోడేళ్లని గ్రహించేటప్పటికే జరగాల్సినదంతా జరిగిపోతుంది. కావును విశ్వాసులారా! మీరు విశ్వాసులుగా ఉంటున్నది యేసుకా? లేక మీ దగ్గర రకరకాల గారడీ మాటలతో సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెడుతూ యేసు నామాన్ని దూషణపాలుగావిస్తున్న కాసుగాళ్లగా అన్నది పరీక్షించుకోవాలి.. జాగ్రత్త సుమా! లెక్క అడిగే దేవున్నే మనం పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. ఆయన లెక్కడిగితే మోసగాళ్ల జీవితాలు ఇలానే వీధుల్లో పడతాయి. అందుకు నిదర్శనమే నేడు తెలుగు రాష్ట్రాల్లో సోకాల్డ్ బోధకుల బతుకులు వీధుల్లోకి వచ్చేస్తున్నాయి. ఇక వారేమొఖం పెట్టుకుని బోధిస్తారు.. సిగ్గు విడిచి బోధించినా, వారే మాక్కావాలి అని నిర్లజ్జగా వారియొద్దకే వెళ్లే వారినేమనుకోవాలి? ఆలోచించాలి!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేవుని దీర్ఘశాంతం.. ఎంతవరకుంటుంది?

దేవుడు ఏ పనినైనా ఎంతో ఉన్నతంగా ఆలోచించి చేస్తారని పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి తెలుస్తుంది. రాబోవుతరం వారు ముందు తరాల వారి చెడుతనము చూచి చెడిపోతారేమోనని ఆ తరాల వారిని నోవాహు కాలంలో నాశనం చేశారని, తరువాత వచ్చిన వారును చెడిపోయినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. నోవహు దినములలో జలప్రళయం వచ్చిన తరువాత వారి కుటుంబం విస్తరించి దేశాలుగా విభజించబడింది.

**ఏలయనగా ఇతని దినములలో భూమి దేశాలుగా విభాగింపబడెను. ★**

దేశాలుగా విభజింపబడిన తరువాత వారు భూమ్యంతట వ్యాపించి స్థిరపడినట్లు, వారందరి భాష ఒకటిగా ఉన్నట్లు కూడా పరిశుద్ధ గ్రంథంలోనే చూస్తాం.

**జలప్రవాహము గతించిన తరువాత వీరిలో నుండి జనములు భూమి మీద వ్యాపించెను.**

**భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. ★**

దేవుడు భూమిని నిండించి విస్తరించి కొనుడని అంటే వారు మనం ఒక్కచోటనే ఉండి పెద్దగోపురం కట్టి అందులో ఉందామని దేవునికి వ్యతిరేకమైన పనిచేయడానికి పూనుకొన్నారు.

**మనము భూమియందంతట చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా ★**

వెంటనే దేవుడు వారిలో ఒకరి భాష ఒకరికి అర్థంకాకుండా తారుమారు చేశారని పరిశుద్ధ గ్రంథం స్పష్టంచేస్తుంది.

**దానికి బాబెలు (తారుమారు) అను పేరుపెట్టిరి. ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను. ★**

అప్పటి కాలంలోగల ప్రజలను దేవుడు చెదరగొట్టి వివిధ ప్రాంతాలకు పంపించి, వారికి వెన్నంటే ఉండి ఏవేవికావాలో సమకూరుస్తూనేవున్నారు. వారి నుండి వచ్చినవాడే అబ్రాహాము. దేవుడు తనకొరకు ఒక జనాంగం ఏర్పరచుకొని వారి ద్వారా దేవుని గురించి తెలియని వారికి తెలియజేయాలని అనుకున్నారు. దానికి మూలపురుషునిగా అబ్రాహామును ఏర్పరచుకొని, ఆయనకు వృద్ధాప్యంలో ఒక కుమారుని (ఇస్సాకు) దయచేసి, ఇస్సాకు రెండవ కుమారుడైన యాకోబు (ఇశ్రాయేలు)కు 12మంది కుమారులను 12 గోత్రాలుగా చేసి, దేవుని గురించి తనకొక జనాంగంగా ఏర్పరచుకొన్నారు. వారు కూడా దేవున్ని సంతోషపెట్టలేకపోయారు. చివరకు బానిసరికంలోకి వెళ్లిపోయారు. 430 సంవత్సరాలు ఐగుప్తీయులకు బానిసలుగా ఉండిపోయారు. వారు బానిసలయిన తరువాత దేవునికి మొర్రపెట్టడం మొదలుపెట్టారు. దేవుడు ప్రేమ చూపేవారు గనుక బానిసలుగావున్నవారిని విడిపించాలని అనుకున్నారు. దానికి దేవుడు ఒక వ్యక్తిని అనగా మోషేను ఏర్పరచుకొని, పుట్టినప్పుడే ఎన్నో అడ్డంకులు వచ్చినా విడిపించి, ఐగుప్తీయుల రాజు దగ్గరే అతని పెంచి పెద్దచేసారు. ఆ రాజు దగ్గర్నుంచే తన వారిని విడిపించి బయటకు తీసుకుని వచ్చేందుకు మోషేను దేవుడెలా వాడుకున్నది తెలిసిందే.

ఇంత చేసిన దేవుడ్ని వారు నడిచిన దారుల్లో అపహసించినట్లు, హేళన చేసినట్లు, సణుగుకొన్నట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. అయినా వారికి ఏమి కావాలో దేవడు వారికవి ఇస్తూనేవున్నారు. చివరకు వారిని దేవుడు అరణ్యంలో నాశనం చేసి కొంతమందినే 'కానాను' అనే ఊరికి తీసుకెళ్లినట్లు చూస్తాం. ప్రారంభంలో దేవునికి వారిమీదవున్న ప్రేమ చివరివరకు లేకపోవుటకు, దేవునికి వారిపైకోపం వచ్చుటకు కారణం వారే! దేవునికికూడా దీర్ఘశాంతం కొంతవరకే! మన విషయంలో కూడా అంతే!

మన ప్రారంభంలో కూడా దేవుడు మన మీద ఎంతో ప్రేమను చూపించి ఏది కావాలంటే అది ఇస్తుంటారు. ఆ ప్రేమను చివరివరకు మనం చేయు పనులను బట్టికాపాడు కోగలిగితే నిత్యరాజ్యం తప్పకుండా మనకు ఇస్తారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

4 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 నవంబర్ 2017

తెరారాధనలతో.. కార్పొరేట్ హంగులతో.. మెరిసిపోయే బోధకులున్న చోటికెళ్తున్న విశ్వాసులారా!

# అవి సినిమాహాళ్లా? లేక చర్చిలా? మీరు విశ్వాసులా? లేక ప్రేక్షకులా?

## వారు సేవకులా? లేక సినీ హీరోలా? మీరు యేసుకి ఫాలోవర్సా? లేక సేవకుల ఫాలోవర్సా?

**జవాబు చెప్పాల్సిన తరుణమాసన్నమైంది! జవాబు చెప్పగలవారెందరు?!**

**తెరారాధనలు, గారడీ విద్యలు చేస్తూ బోధకుల ముసుగుతో భ్రమపరుస్తున్న చోట్లకి ఆరాధనలంటూ బయల్దేరుతున్న చదువుకున్నోళ్లైన విశ్వాసుల.. కాదుకాదు ప్రేక్షకుల పరిస్థితే ఇలా ఉంటే ఆమాత్రం ఈమాత్రం చదువుకున్నోళ్ల పరిస్థితేంటి? ఇక నెరా చదువులేని వారి గతి ఏంకాను? ఇత్యాది ప్రశ్నలెన్నో ఈమధ్యకాలంలోనే క్రైస్తవంలో ఉత్పన్నమౌతున్నాయి.**

దీనంతటికి కారణం – సేవకుడంటూ బయల్దేరుతున్నవారు ఓ చోటే ఉంటూ ఇతర జిల్లాల్లోనూ తెరలపై తమ దర్పాన్ని చూపెడుతూ ప్రసంగాలు చేస్తున్న వారే అంటున్నారు ఈ సంగతులు వింటున్న, చూస్తున్న అనేకులు.

సినీ ప్రేక్షకుల్లా ప్రవర్తిస్తున్న విశ్వాసుల్లారా? కాస్త ఈ సంగతులను గ్రహించండి. మీ క్రేజ్ ఆ యా బోధకులకు ఆస్తుల్ని కూర్చిపెట్టచ్చేమోగాని మనల్ని పిలిచిన దేవుని సేవకు ఏమాత్రం ఉపయోగపడట్లేదన్న నిజాన్ని గుర్తెరగండి. ఇప్పుడైనా ఆలోచించండి.. లేకుంటే ఇంకెప్పుడాలోచిస్తారు? ఇకపైనైనా మీ కుటుంబాల్లో చర్చించుకోండి! మిమ్మల్ని ఓనాడు క్రీస్తు బోధలతో రక్షణలో బలపర్చిన మీ తొలినాటి సేవకుల్ని గుర్తుచేసుకోండి.. సహకరించండి. లేదా మీ ఊర్లో, వీధిలో ఉండే యథార్ధవంతులైన సేవకులకు సహకారులుగా ఉండండి. అని ఈ సంగతులెరిగిన అనేకమంది పెద్దలు, వాక్యాసక్తిపరులు కోరుతున్నారు. ఏమంటారు?

**– బ్రదర్ వైకెయార్,** హోలి బైబ్లిసిస్ట్.



## కనబడుట లేదు

ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. నులకపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు మంగళగిరి – తాడేపల్లి మధ్యలోనున్న నులకపేటలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు.. *మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబికులు.*

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టిఐసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9885771982**

# యేసుక్రీస్తును గూర్చి కొన్ని బైబిల్ సత్యములు



**బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

***(అ) యేసుక్రీస్తు దైవసుతుడు :***

| | |
|---|---|
| మత్తయి 1:21 | యేసు |
| మత్తయి 1:23 | ఇమ్మానుయేలు |
| మత్తయి 3:17 | దేవుని అభిషిక్తుడు |
| మత్తయి 16:16 | సజీవుడగు దేవుని కుమారుడు |
| లూకా 19:10 | లోక రక్షకుడు |
| యోహాను 3:2 | దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడు |
| యోహాను 9:35–37 | దేవుని కుమారుడు |
| యోహాను 15:1–8 | నిజమైన ద్రాక్షావల్లి |
| యోహాను 18:37 | రాజు |
| అపొ.కా. 2:25,30,36 | క్రీస్తు |
| అపొ.కా. 3:22,23 | ప్రవక్త |
| 1 థెస్సలో. 1:1 | ప్రభువు |
| హెబ్రీ 3:1 | ప్రధాన యాజకుడు |
| హెబ్రీ 12:2 | విశ్వాసమునకు కర్త, దానిని కొనసాగించువాడు |
| 1 యోహాను 2:1 | ఉత్తరవాది (ఆదరణ కర్త) |
| 1 యోహాను 5:20 | నిజమైన దేవుడు, నిత్య జీవము |
| ప్రకటన 1:18 | ఆల్ఫా మరియు ఓమెగా (ఆది, అంతము) |

***(ఆ) రక్షకుని గూర్చి ప్రాథమిక సత్యములు :***

| | |
|---|---|
| యోహాను 3:16 | దేవుని అద్వితీయ కుమారుడు |
| యోహాను 6:14, 20:30,31 | అనేక సూచక క్రియలు చేసెను |
| యోహాను 7:46 | యేసు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడలేదు |
| యోహాను 8:56–58 | ముందుగా వసించువాడు |

# కాపరి Vs అపవాది దాడి

చాలామంది దేవుని సేవకులు వారి జీవితాలలో విస్తారమైన సమస్యలు, దీర్ఘకాల వ్యాధులు, ఆర్థిక సమస్యలు, ఆందోళన, ఊహించని కుటుంబ విషాదాలను ఎదుర్కొంటు న్నారు. ఏం జరుగుతుంది? **'అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును' (2 తిమోథి.3:1)** అని బైబిల్ హెచ్చరిస్తుంది. శత్రువు ఆధ్యాత్మిక నాయకులపై ఎంతో బలత్కారము చేస్తున్నాడు.



బిషప్.ఎం.ఎ.పాల్

**'గొఱ్ఱెల కాపరిని కొట్టుదును, గొఱ్ఱెలు చెదిరిపోవును' (మార్కు 14:27)** అనే విషయం నేటి తరమువారికి జ్ఞాపకము వచ్చేలా చేస్తున్నాడు. గనుక మనలో ప్రతి ఒక్కరి ప్రార్థనలు నాయకులకు రక్షణగోడగా ఉండాలి. ప్రతి కాపరి మరియు ఆధ్యాత్మిక నాయకులందరూ ఎల్లప్పుడూ ఒత్తిడిలో జీవిస్తారన్న విషయం మనందరికి తెలిసిందే. కొన్ని విషయాలు మనలను ఆందోళనకు గురిచేస్తాయి. ఉదాహరణకు – ప్రతినెలా వందలాది సేవకులు ఒత్తిడివలన, చల్లారిపోవుట వలన, ఓటమివలన పరిచర్యను విడిచిపెడుతున్నారు. అందులో 97శాతం మంది వారు ఎదుర్కొనే సవాలులకు తగిన శిక్షణ లేకపోవుట వలన అంటున్నారు. 87 శాతం మంది కాపరి పరిచర్య వారి బిడ్డలకు ప్రతికూలమైన పరిస్థితులను కల్పిస్తుందంటున్నారు. 70 శాతం మంది అధిక ఒత్తిడి, సరియైన పోషణ లేకపోవుట, ఆర్థిక సమస్యలు, బాధను పంచుకోవడానికి ఎవరూ లేకపోవుట, అనే కారణాలు చెబుతున్నారు. 65 శాతం మంది పరిచర్యలో ఉంటూ వదిలేయాలని అనిపిస్తుందని చెప్పేవారు. వీటన్నిటి మధ్య సాతాను తన ఇష్టానుసారంగా చెలరేగిపోతున్నాడు. ఈ కావలివారు ఎక్కడున్నారు? యేసు తనకు సంభవించబోయే శ్రమను ఎదుర్కొనుటకు ప్రార్థిస్తున్నప్పుడు శిష్యులు ఏరీతిగా నిద్రించారో అదే రీతిగా మనము చేయుచున్నాము. మీ ఆత్మీయ నాయకుల కోసం మీరు ఉపవసించి ప్రార్థిస్తున్నారా?

మనము ఏమి చెయ్యాలి? దేవుడు నాయకుల చుట్టూ ప్రతి విశ్వాసి ప్రార్థనా సహకారములు ఉండాలని పిలుస్తున్నాడు మరియు సార్వత్రిక సంఘము శత్రువు యొక్క దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని కోరుతున్నాడు.

**'నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము**

**నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము' (2తిమోతి 2:1–2)**

**'ఏలయనగా, మనము పోరాడునది శరీరులతో కాదు, ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము' (ఎఫెసీ 6:12)**

ఈ నాలుగు రకాల శక్తులు తరచుగా దేవుని సేవకులకు వ్యతిరేకముగా నిలిచి దాడిచేస్తున్నాయి.

**'మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఇలాగు చెప్పుట వింటిని – దివారాత్రము మన దేవుని యెడల మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవునివాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను.' (ప్రకటన 12:10)**

అపవాది గర్జించు సింహమువలె దేవుని ప్రజలపై దాడిచేస్తూ నానావిధములైన సమస్యలను వారి కుటుంబాలలో బిడ్డల మధ్యలో, పరిచర్యలో సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో మనము ప్రార్థించే స్త్రీ, పురుషుల యొక్క అవశ్యకతను గుర్తించాలి.

**'నేను దేశమును పాడుచేయకుండునట్లు ప్రాకారమును దిట్టపరుచుటకును, బద్దలైన సందులలో నిలుచుటకు, తగినవాడెవడని నేను ఎంత విచారించినను ఒకడైనను కనబడలేదు.' (యెహెజ్కేలు 22:30).**

ఇలాంటి గొప్ప యుద్ధంలో క్రీస్తు యొక్క సర్వశరీరము పాల్గొన్నప్పుడు, ఉపవాస ప్రార్థనల యొక్క అద్భుతమైన ఫలితాలను మనం చూడొచ్చు.

### బిషప్ ఎం.ఎ.పాల్ గారు తమ దగ్గరకొచ్చిన సేవకులతో మాట్లాడుతూ ఇలా అన్నారు..

**❒ ఎవరైతే మందపై అధికారులుగా ఉండాలనుకుంటారో వారికి క్రీస్తు ఆత్మ లేనట్లే! మందకు మాదిరిగా ఉండాలనుకుని ఉంటున్నవారే క్రీస్తు ఆత్మ కలిగిన వారు!! ❒ నన్ను గురించి నేను పరిచయం చేసుకోడానికి రాలేదు. దేవుని గురించి పరిచయం చేయడానికే వచ్చాను. అందుకే ఆయన నన్ను ఏర్పరచుకున్నారు. మిమ్మల్ని కూడానేమో? ఆలోచించండి!**

**❒ సంఘాల్లో 10% (దశమ భాగం) ఇచ్చే వారెందరు? ❒ సేవకునికి సేవకులుంటారు? లేక అనుచరులుంటారా? ❒ డినామినేషన్‌కో సిద్ధాంతమా?**

**అవునా? కాదా?**

# వీరికో న్యాయం! విశ్వాసులకో న్యాయమా?!

మనలో టివి బోధకులైనా, మరేరకం బోధకులైనా, కాపర్లైనా వారిలో అనేకులు ఇలా ఉన్నారు. విశ్వాసులకు కష్టాలొస్తే దేవున్ని ప్రార్థించండని చెబుతుంటారు. అవకాశమున్నా వారి కష్టనష్టాల్లో పాలుపంచుకోరు. విశ్వాసులేమో వీరికి చెబితే తమకు కొంతైనా ఆదరణ దొరుకుతుందని భావిస్తుంటారు. విశ్వాసులయెడల అట్టి ఆదరణ మచ్చుకైనా కనబర్చరు. దేవున్ని ప్రార్థిస్తే దేవుడే మీ బాధలు తీరుస్తాడనీ చెబుతుంటారు. అదే వీరి అవసరాలకైతే మాత్రం విశ్వాసులపై ఆధారపడతారు. తమ ఫోన్‌నెంబర్లను, బ్యాంకు అకౌంట్ నెంబర్లను ఇస్తుంటారు. ప్రభువు మిమ్మల్ని ప్రేరేపించినకొలదీ డబ్బు పంపమంటుంటారు. విశ్వాసులకు చెప్పిన సూత్రం వీరికి వర్తించదా? వీరు కూడా దేవునికే ప్రార్థించవచ్చు కదా? ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే... డబ్బు పంపమన్నది కష్టాల్లోనున్న విశ్వాసులను కాదని, ధనవంతులైన విశ్వాసులనేనన్న జవాబిస్తూ తప్పించుకోజూచుటకు అట్టి బోధకులు వెనుకాడరు. అందువల్ల అట్టివారి యెడల జాగ్రత్తగా ఉండాలని పరిశుద్ధ గ్రంథంలో పట్టున్న వారు కోరుతున్నారు.


# పెండ్లిరోజు శుభాకాంక్షలు

(నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్రం సదాశివపేట ముఖ్య కేంద్రంగా సేవచేస్తున్న బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, సిస్టర్ శివలక్ష్మి దంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు

– సేవకులు, బంధువులు మరియు కుటుంబీకులు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

యూట్యూబ్‌లో **Holy Bible TV** లో వీరి ప్రసంగాలు వీక్షించగలరు!



కుమారులు స్వర్ణరాజ్ పాల్, ప్రభురాజ్ పాల్‌తో దంపతులు

TV ద్వారా వాక్యపరిచర్య



వాక్యాన్వేషణ

ప్రపంచమంత ఉన్న క్రైస్తవులను ఆదరించుచున్న ఏకైక TV ప్రోగ్రామ్

ప్రసంగరత్న, దైవదాసులు

రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు

దైవదీవెన ఆడియో, వాక్యానేషణ, వీడియో వర్తమానికులు.

ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ | 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ | 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ | 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ | 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ | 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ | 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ | 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ | 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి


SAM KUMAR INTERNATIONAL MISSION

✆ 9666444222 www.aptu.org.in

# అపొస్తలుల కార్యములు – ఓ వివరణ!

‘అపొస్తలుల కార్యములు’ పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి ‘క్రైస్తవనాడు’కు ప్రత్యేకం!

9



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

తృణికరింపబడిన ప్రజలు నజరేతు గ్రామములో యేసు పెరిగెనని మరియు యేసు నజరేయుడని అపొస్తుల కార్యములు మరియు 4 సువార్తలలో ఏయే వచనములలో వ్రాయబడియున్నది నేడు కూడా తృణికరింపబడిన ప్రజలను కోరుకుంటాడా?

1) పేతురు ఇశ్రాయేలు ప్రజలకు సువార్త ప్రకటించు దేవుడు ‘ నీ నజరేయుడగు యేసు’ చేత అద్భుతములను, మహత్కార్యములను, సూచక క్రియలను జరిగించెనని చెప్పుచున్నాడు ( అపొ.కా. 2:22). ‘ ఈ నజరేయుడైన యేసు’ అను పదము అపొస్తుల కార్యములలో 7 పర్యాయములు వ్రాయబడియున్నది. యేసు మనుష్యులచే తృణీకరింపబడనవాడు (యెషయా 53:3) మరియు ఆయన పెరిగిన నజరేతు గ్రామము కూడా మనుష్యులచే తృణీకరింపబడినది (యోహాను 1:46). అయినను తృణీకరింపబడిన గ్రామములో యేసుక్రీస్తు పెరుగుటకు దేవుడు ఈ గ్రామమును కోరుకున్నాడు. ఈలాగున మనము మనుష్యులచే తృణీకరింపబడి ఎన్నికలేని వారమై యున్నను దేవుడు తన సేవకై ఏర్పరచుకొనునని మనము తెలుసుకోవాలి (1కొరింథీ. 26:29).

2) అపొస్తుల కార్యములు 3:6 మరియు 4:10లో పేతురు ‘నజరేయుడగు యేసుక్రీస్తు’ నామమును ఉచ్చరించి 40 సం॥ల పుట్టు కుంటివానిని స్వస్థపరచాడు అని మనము గ్రహించగలము (అపొ.కా. 4:22).

3) అపొ.కా. 10:38 నందు పేతురు కుర్నేలి గృహమున కూడను అన్యజనులకు యేసును గూర్చి సువార్తను ప్రకటించుచు ఆయన ‘నజరేయుడగు యేసు’ అని చెప్పుచున్నాడు (అపొ.కా. 10:1, 10:44,45).

4) అపొ.కా. 26:9 నందు పౌలు ‘నజరేయుడగు యేసు’ నామమునకు విరోధముగా అనేక కార్యములు చేయవలెనని నేననుకొంటినని చెప్పుచున్నాడు.

5) అపొ.కా. 22:8లో యేసు కూడా తాను తన గురించి ‘నజరేయుడనగు యేసు’ అని చెప్పుకొనుచున్నాడు.

6) అపొ.కా. 24:19లో తెర్తుల్లు అను పేరు కలిగి మరియు యూదుల పక్షము వహించిన ఒక న్యాయవాది ‘క్రైస్తవమతము’ అను మాటకు బదులు నజరేయుల మతము అని బోధించుచున్నాడు. ‘క్రైస్తవ మత ప్రజలు’ అనగా యేసుక్రీస్తును అనుసరించు ప్రజలు క్రీస్తు అనగా మెస్సయ్య అనగా అభిషిక్తుడు భూలోకమునకు వచ్చునని ఇశ్రాయేలు ప్రజలు ఆ దినములలో ప్రవచనముల ఆధారముగా కనిపెట్టుచుండిరి. ఈ క్రీస్తు అను శ్రేష్ఠమైన నామము క్రైస్తవులు పొందుకుండుటకు వారు క్రైస్తవులు అను మాటకు బదులు ‘నజరేయుల మత ప్రజలు’ అని సంబోధించేవారు. నజరేతులో నాగరికత లేని ప్రజలు ఉండేవారు కనుక క్రైస్తవులను అవమానపరచుటకు వారు నజరేయుల మతము అనుసరించు వారు అని సంబోధించేవారు.

7) అపొ.కా. 6:14నందు యూదులు ఈ ‘నజరేయుడైన యేసు ఈ చోటును పాడు చేసి మోషే మనకిచ్చిన ఆచారములను మార్చును ‘అని స్తెఫెను చెప్పుచున్నాడని అబద్ధముగా స్తెఫెను పై నేరము మోపుచున్నారు.

8) లూకా 24:19నందు యెరూషలేము నుండి ఎమ్మాయి గ్రామము వెళ్లుచున్న క్లెయిఫా యేసును ‘నజరేయుడైన యేసు’ని సంబోధించుచున్నాడు.

9) యోహాను 1:45,46లో ఫిలిప్పు యేసును ‘నజరేయుడైన యేసు’ అని చెప్పుచున్నాడు మరియు నతానియేలు ‘నజరేతులోనుండి’ మంచిదేదైనా రాగలడా అని చెప్పుచున్నాడు. ఎందుచేతననగా ఆనాటి ఆనాటి నజరేతు గ్రామ ప్రజలకు నాగరికత అయినను, మంచి ప్రవర్తన అయినను, ఇతరులను గౌరవించి మాటలాడుట అయినను తెలియకుండెను. అయినను యేసు ఈ గ్రామములో పెరుగునట్లు దేవుడు కోరుకొనుచున్నాడు అలాగే అర్హతలేని మనలను కోరుకొని దేవుడు గొప్ప రక్షణను మనకు దయచేసి యున్నాడు.

10) లూకా 1:26 ప్రకారమ యేసు ఈ లోకములో జన్మించుటకు ‘నజరేతు’లోని పేద కన్య మరియను కోరుకున్నాడు.

11) లూకా 2:11 ప్రకారము యేసు బెత్లేహేములో జన్మించాడు. కానీ, ఆ తదుపరి లూకా 2:39,40 ప్రకారము యోసేపు, మరియలు శిశువైన యేసుతో వారు నజరేతునకు తిరిగి వెళ్లారని, అచట యేసు పెరిగెనని చదువుతున్నాము.

12) మత్తయి 13:53-58 యేసు స్వదేశమునకు (అనగా నజరేతునకు) వచ్చాడు. కాని, అచ్చట ప్రజలు యేసుని గురించి ‘ఇతడు వడ్లవాని కుమారుడని’ గుర్తించారు కానీ ఈయన దేవుని కుమారుడు, క్రీస్తు అనగా మెస్సయ్య అని దేవునిచే అభిషేకించబడి ఈ లోకమునకు పంపబడి ఉన్నాడని వారు గ్రహించలేదు.

13) మత్తయి 21:5-11 ప్రకారము యేసు గాడిద పైన కూర్చొని యెరూషలేము ప్రయాణము చేయుచుండా ‘దావీదు కుమారునికి హోసన్నా’ అంటూ అందరూ ఆయనను స్తుతించుచుండగా ప్రజలు యేసుని గురించి ఈయన గలిలయా లోని ‘నజరేతు వాడగు ప్రవక్తయైన యేసు’ అని చెప్పుచున్నారు (మత్తయి 21:5-11)

14) మార్కు 10:46,47 ప్రకారము ఒక గుడ్డి బిక్షకుడు కూడా ‘నజరేయుడైన యేసు’ అనగా ఆయన దావీదు కుమారుడని, ఆయన తనకు స్వస్థతనిచ్చువాడని గుర్తించాడు.

15) మత్తయి 26:69,70 ప్రకారము ప్రజలు యేసునకు మరణ కరమైన తీర్పుతీర్చుచుండగా ఒక చిన్నది యేసును చూచి ‘వీడును నజరేయుడగు యేసుతో ఉండెను’ అని చెప్పుచున్నది.

16) మార్కు 1:23-26 ప్రకారము అపవిత్రాత్మ పట్టినవాడు యేసుని చూచి ‘నజరేయుడగు యేసు’ అని కేకలు వేయుచున్నాడు. అనగా అపవిత్రాత్మ పట్టిన వానితో ఉన్నా దయ్యమునకు యేసు నజరేయుడని తెలుసు.

17) యోహాను 18:1-6 ప్రకారము ఇస్కరియోతు యూదాతో కూడా సైనికులు మరియు ఇతరులు యేసును పట్టుకొనుటకు వచ్చి ఉండగా, యేసు మీరెవరిని వెదుకుచున్నారు అని వారిని అడిగెను. అందుకు వారు ‘నజరేయుడగు యేసు’ అని ఉత్తరమిచ్చిరి.

18) యోహాను 19:18,19 ప్రకారము పిలాతు యేసును సిలువ వేయించిన పిమ్మట, అతడు యేసును గురించి ‘యూదుల రాజైన నజరేయుడగు యేసు’ అను పైవిలాసము వ్రాయించి సిలువమీద పెట్టించెను. అనగా యూదుల రాజును మేము సిలువ వేయించామని యూదులను అవమాన పరిచాడు. మరియు యేసు నజరేయుడు అనగా నాగరికత లేని గ్రామమునకు చెందిన వాడని, యేసును కూడా అవమానపరిచాడు. కానీ, ఒక సమస్యలో చిక్కుకొని క్రీ.శ. 36లో ఆత్మహత్య చేసుకున్నాడని బైబిల్ నిఘంటువులో వ్రాయబడి ఉన్నది.

19) మార్కు 16:6 ప్రకారము సుగంధ ద్రవ్యములు సిద్ధపరచుకొని యేసు సమాధి యొద్దకు వచ్చిన స్త్రీలతో ఒక దూత ‘నజరేయుడైన యేసు’ లేచి యున్నాడని శుభ సందేశము వారికి తెలియజేసాడు. పైన వివరించబడిన 4 సువార్తలలో మరి ప్రత్యేకముగా అపొస్తలుల కార్యములలో యేసుని గురించి ‘నజరేయుడైన యేసు’ అని వ్రాయబడుట ఒక ప్రత్యేకత అయియున్నది.

## లోకోక్తులు

❖ ఆలోచనకు కార్య రూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలో చన ఆలోచనలాగే మిగి లిపోతుంది. - బుద్ధుడు

❖ ఆత్మ విశ్వాసం మంచిదేగాని, అది శృతి మించితే సమస్యే - గాంధీజీ

# గట్టి ర్రూను



**డా.పి.బి.మనోహర్**

తెనాలి

**నా** సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి – యాకోబు 1:1-3

లూయిస్ పాపి కొండలు చూచుటకు వెళ్లాడు. అక్కడ కొండలపై అనేక చెట్లు ఉన్నవి. లూయిస్ ఆ చెట్ల మధ్య విహరించుచుండగా ఒక వ్యక్తి గొడ్డలి భుజముపై పెట్టుకొని కొండ ఎక్కుట కనబడింది. లూయిస్ అతనిని పలకరించాడు. “తాతా! గొడ్డలి తీసుకొని కొండ ఎక్కుచున్నావు ఎందుకు?” అని అడిగాడు. అందుకు ఆ వ్యక్తి “నాకు కొన్ని దుంగలు కావాలి. నా ఇంటికి మూల స్థంభమువలె ఉపయోగించుకొనుటకు మంచి ర్రూను కావాలి. అందుచేత కొండపైకి వెళ్లుచున్నాను. అక్కడ ఉన్న చెట్లను కొట్టి ఆ ర్రూనుతో ఇల్లు కట్టుకొంటాను” అన్నాడు. లూయిస్‌కు ఆశ్చర్యము కలిగింది. “ర్రూను కొరకు కొండపైకి వెళ్లడము ఎందుకు? ఇక్కడ చాలా చెట్లు ఉన్నవి కదా? వీటిలో ఒక చెట్టు నరికితే నీకు పనికి వస్తుంది కదా?” అన్నాడు.

అందుకు ఆ ముసలి వ్యక్తి “అబ్బే ఇవన్నీ పనికి రావండీ! నాకు గట్టి ర్రూను కావాలి. గట్టి ర్రూను ఎత్తైన స్థలములోనే పెరుగుతుంది. అక్కడ బలముగా వీచే గాలులకు నిలబడగలిగే చెట్లు మాత్రమే ఉంటాయి. ఎంత పైకి వెళతామో అంత బలమైన గట్టి ర్రూను నాకు లభిస్తుంది. అటువంటి చెట్లు అక్కడే పెరుగుతాయి” అన్నాడు.

లూయిస్ ఆ మాటలు విని తన భార్యతో “ఈయన చెప్పింది చాలా కరెక్ట్. దేవుడు కూడా మన నుండి అదే ఆశిస్తున్నారు. శ్రమలు అనే గాలులు, శోధనలు అనే తుఫానులు వచ్చినప్పుడు మనము బలంగా ఎదుగుతాము. సాతాను యొక్క పన్నాగములను ఎదిరించ గలిగినంత శక్తిమంతులము అవుతాము. అప్పుడు మాత్రమే విశ్వాసములో స్థిరులుగా ఉంటాము” అని చెప్పాడు.

# ఓఫీర్ పసలేని వాదన!

(మొదటిపేజీ తరు వాయి) కాని, 'ఓఫిరిస్టులు' మాత్రం గొప్పవిజయంగా భావిస్తుండుటను చూసి చాలామంది క్రైస్తవులు ఆశ్చర్యపోతున్నారు. హైందవ క్రైస్తవం పుస్తకం అవాస్తవాలపుట్ట అని గత 'క్రైస్తవనాడు'లో వచ్చింది నూటికి నూరుపాళ్లూ నిజమైందన్నది ఆ చర్చ నిరూపించింది అంటున్నారనేకులు. వేదాల్లోనే యేసు ఉన్నాడన్న వాదన వదిలేసి.. నాకనిపించింది.. రాసాను.. నచ్చితే తీసుకోండి లేకుంటే లేదు.. నాకా స్వాతంత్ర్యం ఉందన్న విధాన ఆనాడు ఓఫీర్ మాట్లాడ్డాన్ని తప్పు పడుతున్నారెందరో! ఓఫీర్ అలా పసలేని నస వాదన చేయడం చూసి అది ఆయన అజ్ఞానాన్ని తెలియజేసిందని, ఆమాత్రం దానికి వేదాల్లోనే యేసు అంటూ సవాళ్లు ఎందుకు? గుండు కొట్టించుకుంటాను, పిలక పెట్టించుకుంటాను లాంటి వ్యర్థ పదాలను గంభీరంగా వాడడమెందుకు అన్నది ప్రస్తుతం మరనేక చర్చలు జరిగేందుకు తావిస్తున్నాయి. అయినా హిందువులకు గుండు, పిలక ఉండి తీరాలా ఏంటి? అన్నవారూ లేకపోలేదు.



జరగిన చర్చపై ఓఫీర్ అనవసర స్పందనను బట్టి పుట్టా సురేంద్రబాబు రకరకాల అంశాలు లేవనెత్తుతూ సోషల్ మీడియాల్లో ఓఫీరును, ఓఫీరిస్టులను ఎండగట్టేస్తున్నారనీ తెలుస్తోంది. చర్చకు సంబంధించి ఓఫీర్ మాట్లాడిన వీడియోలో డొల్లతనం తప్ప నిజాలెంతమాత్రమూ కనబడ్డంలేదంటున్నారు వాటిని వీక్షించిన వారెందరో!

## ఓఫీర్ హైందవ క్రైస్తవంలోనున్న అబద్ధాలు.. తెచ్చిపెడుతున్న తంటాలు!

◆ బుద్ధిహీన స్పందనలు ◆ చావలేని జవాబులు ◆ మారాతలే గొప్పన్నచందాన వ్యవహరిస్తున్న ఓఫీర్.. ఓఫిరిస్టులు! ◆ ఓఫీర్ రాసిన పుస్తకాల్లోనున్న విషయాలెన్నో 'పరిశుద్ధ గ్రంథానికి' వ్యతిరేకమేనంటున్న వాక్యంలో పట్టున్నవారు.

## దేనిజత పక్షి దానికుండక మానదు



**ప్రదీప్ కుమార్..**
**క్రిమినల్.. టెక్నాలజీ ఇంకెన్నాళ్లు ?!**
**అమాయకంగా.. కాదుకాదు వేలంవెర్రిగా**
**నమ్మేటోళ్లు ఉన్నంతవరకు!**

వీటిపై దేవుని వాక్యానుసార వివరణ త్వరలో! చదవండి.. దైవోద్దేశాలు మాత్రమే ఎరగండి!!

**కాపరి లేని గొర్రెలు - ఎక్కడ?!**
**యేసు చెప్పెను – 'నాడు'! కంటికి కనబడుతోంది – 'నేడు'!!**
**అవెక్కడో వాక్యానుసారంగా తెలపనుంది – 'క్రైస్తవనాడు'**
**తెరారాధన?!**

# విశ్వాసిది ఆత్మీయ పోరాటం



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

యేసుప్రభువు బోధ ల్లోని 'సాధికారత' ఆనాడూ ఈనాడూ కూడా అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. మానవ చరిత్రలో ఎన్నో ఉద్యమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఊపిరిపోసి, ఎంతోమంది నాయకులకు అవి స్ఫూర్తినిచ్చాయి. అందుకే ఆయన బోధలు విన్న ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారని, యేసుక్రీస్తు సాధికారతతో బోధించారని బైబిలు (మత్తయి 7:29) చెబుతుంది.

అంతకు మునుపు పసలేని ప్రసంగాలకు అలవాటు పడిన ప్రజలు యేసు మాటల్లో నిజమైన దేవుని శక్తిని అనుభవించారు. ఎడారిలో సెలయేటినీళ్ల మాధుర్యాన్ని ఆయన మాటల్లో ప్రజలు చవిచూశారు. ఆయన బోధలకున్న సాధికారత ఆయన జీవితంలోనుంచి పుట్టుకువచ్చిది. ఎందుకంటే యేసుక్రీస్తు ఏదైతే బోధించారో దానిని తు.చ. తప్పకుండా అమలు పర్చారు. పారదర్శకత, పారమార్థిక లోతులతో తెరచిన పుస్తకంలాగా ఉండిన ఆయన జీవితం ఆయన బోధలకు ప్రత్యక్ష సాక్ష్యంగా, ప్రామాణికంగా నిలిచింది.

అక్కడా ఇక్కడా సేకరించిన నాలుగైదు తలంపులకు, తెలిసిన రెండు మంచి తెలుగు పదాలు జోడించి ప్రజల మీదికి వదిలే ప్రసంగబాణాలు బోధలు కానేరవు. నిండా కల్మషంతో, అపవిత్రతతో నిండిన జీవితాలను కలిగి ఉన్న బోధకుల ఊకదంపుడు ప్రసంగాలు దేవుని రాజ్యాన్ని నిర్మించలేవు. నిజమైన బోధకుల ప్రసంగాలు పునరుత్థాన శక్తిని కలిగి ఉంటాయి. చితికిపోయిన ప్రజల జీవితాలను పునర్నిర్మించే విధంగా ఉంటాయి. యేసు ప్రభువు మాటల్లోని ఆ శక్తి, దుర్బలులుగా లోకం ముద్రవేసిన ఆయన శిష్యులను ఖండాంతరాలకు సువార్తను తీసుకెళ్లగలిగిన అసాధారణల దైవసేవకులుగా, హతసాక్షులుగా, సువార్తికులుగా రూపుదిద్దింది.

తెలిసి పాపం చేయడం ఎంత శాపగ్రస్తమైన విషయమో, కళ్ళెదుట పాపం జరుగుతోందని తెలిసీ ఏమీ పట్టనట్టు మనకెందుకులే! అని ఊరుకోవడం విశ్వాసులకు అంతకన్నా శాపగ్రస్తమైన విషయం. దేవుని పనిని మన స్వంత ఇంటి పనిలాగా పరిగణించవలసిన అత్యున్నతమైన ఆత్మీయ స్థితికి విశ్వాసులు చేరుకోవాలన్నది ప్రభువు అభిమతం. పునరుత్థాన శక్తి కలిగిన బోధకులను సన్మానించడం, అపవిత్రులైన స్వార్థపరులైన బోధకులను సంఘానికి ఆమడదూరంలో పెట్టడం విశ్వాసులకు దేవుడప్పగించిన బాధ్యత. 'పునరుత్థాన శక్తి'కి పూర్తిగా వ్యతిరేకమైనది వినాశక శక్తి. మనం వినే బోధల్లో ఈ రెండింటిలో ఏదో ఒకటి ఉంటుంది. ఈ రెండింటినీ వివేచించే శక్తిని దేవుడు ప్రతి విశ్వాసికీ అనుగ్రహించాడు. సాతాను శక్తిని నిర్మూలించవలసిందే తప్ప, వాడితో రాజీపడేందుకు దేవుని అనుమతి లేదు. విశ్వాసిది అలుపెరుగకుండా, విజయం సాధించే వరకు చేయవలసిన అసలు సిసలైన ఆత్మీయ పోరాటం. అందుకు యేసు ప్రభువు వారి పునరుత్థాన శక్తి విశ్వాసికెప్పుడూ ఉంటుంది.

## జీవమార్గము



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

రక్షణయను రథమునకు –
రథసారధి క్రీస్తేసేనట
పరిశుద్ధ జనన మొందిన –
పరిశుద్ధాత్ముడు క్రీసేసేనట
పాపిని బిలిచి పావనుని జేసిన –
దైవ కుమారుడు క్రీస్తేసేనట
అంత్యకాలమున అవనికేతెంచిన –
పరిశుద్ధ బాలకుడు క్రీస్తేసేనట
ఇహమందు శాంతిసంధలు చిందించిన – శాంతి కరుడు క్రీస్తేసేనట
నేనే మార్గము సత్యము జీవమన్న – జీవాధిపతి క్రీస్తేసేనట
క్రొత్త ఆకాశమునకు పయనమయ్యే – మార్గము క్రీస్తేసేనట
జీవ మార్గము విడిచి వేరొకమార్గము
జేరువానిని జూచి – పట్టుకొని
జీవమార్గము జూపించు – విధానమే విధానమట అది క్రీస్తేసేనట!

# స్మార్ట్‌గా...!



దేవుడు మనుషులు 'స్మార్ట్'గా ఉండాలను కుంటే.. మనుషులేమో 'స్మార్ట్ గా' ఫోన్ తదితర వస్తువులను తయారు చేస్తున్నారు. తాము స్మార్ట్‌గా ఉండుట అసాధ్యమన్నట్లు తమ ప్రవర్తనల్లో కనబరుస్తున్నారు అని అర్థమొచ్చేట్లు ఓ ప్రసంగంలో చెప్పారు యంగ్ హోలీటీం అధినేత డా.జాన్ వెస్లీ.

పై మాటలకు కాస్త వివరణ విశాఖలోనున్న రెవ.కుమార్‌దాస్ ఇలా ఇచ్చారు. రెవ.కుమార్‌దాస్ ఇచ్చిన వివరణేంటో చదివేయండి మరి!

## స్మార్ట్‌గా ఉండాలనుకుంటున్నారా?

సమకాలీన సమాజంలో స్మార్ట్ అనే పదం పరిపాటిగా వాడుతున్నారు. రాజకీయనాయకులు, అధికారులు మొదలు సామాన్య వ్యక్తుల నోళ్లలో సహితం నానుతున్న మాట. ఎవరు ఎలా ఉన్నా, అన్నా, క్రైస్తవులు ఎలా స్మార్ట్‌గా ఉండాలి అనే భావంతో పెల్లుబికిన ఈ వ్యాసం క్రైస్తవులకు మాత్రమే గాక సర్వసమాజానికి ఉపయుక్తమైతే వ్యాస రచయితకు అంతకు మించి మరేం కావాలి.



**ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యం వారిది. దు:ఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు. సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతం త్రించుకొందురు. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు. కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు. హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు. సమాధానపరచువారు ధన్యులు; వారు కుమారులనబడుదురు. నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్దముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.** – మత్తయి 5:3–11

యేసు మాటలలో ఎవరు స్మార్ట్ అనేది అంతర్గతంగా దర్శనమిస్తుంది. ధన్యులు అనే మాట బదులు స్మార్ట్ చేర్చి చదవండి, తరించండి!

### స్మార్ట్‌గా సంచరించడానికి సవాళ్ళు – పది :

### స్మార్ట్ చర్చ్

1. దర్శనము కలిగిన సంఘం
2. దర్శనాన్ని సాధించే దారులు కలిగిన సంఘం
3. సాక్ష్యం కలిగిన సంఘం
4. పరిచారకులను నియమించే సంఘం
5. జీవించుచున్న సంఘం
6. సేవకులను పంపే సంఘం
7. మాదిరికరమైన సంఘం
8. క్రైస్తవేతరులకు సువార్తనందించే మార్గాలు కనుగొనే సంఘం
9. స్త్రీలను గౌరవించే సంఘం
10. ఆరోగ్యకరమైన సంఘం

### స్మార్ట్ పాస్టర్ (తీతు 1:6-9)

1. అవిధేయుడు కానివాడు
2. ముక్కోపి కానివాడు
3. దుర్లాభము అపేక్షించనివాడు
4. అతిధి ప్రియుడు
5. సజ్జన ప్రియుడు
6. స్వస్థబుద్ధికలవాడు
7. ఆశానిగ్రహము కలవాడు
8. హితబోధ విషయమై జనులను హెచ్చరించువాడు
9. ఎదురాడువారి మాటలను ఖండించువాడు
10. ఉపదేశమునకుసరించిన బోధను చేపట్టువాడు

### స్మార్ట్ క్రిస్టియన్

(సామెతలు 14:15-35)

1. వివేకవంతుడు
2. త్వరగా కోపపడనివాడు
3. తన పొరుగువానిని ప్రేమించువాడు
4. బీదలను కటాక్షించువాడు
5. మేలు కలిగించువాడు
6. వట్టిమాటలు కట్టిపెట్టువాడు
7. నిజము పలుకువాడు
8. యెహోవాయందు భయభక్తులు కలవాడు
9. సాత్వికుడు
10. బుద్ధిగలవాడు

### స్మార్ట్ ఇవాంజిలిజం

1. జాలరివలె చేపలున్నచోటికి వెళ్ళు
2. చెప్పింది చెయి
3. క్రైస్తవేతరులను క్రీస్తువైపు నడిపించు
4. సువార్తీకరణలో క్రొత్త విధానాలనుఅనుసరించు
5. సాక్ష్యాలు సహకరిస్తాయి
6. ఇతర మతాలను విమర్శించకు
7. సాధారణ భాష వాడు
8. మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండు
9. అవతలివ్యక్తిని చేరుటకు వారధిని నిర్మించు
10. ఆత్మీయ, భౌతిక అవసరతలను తీర్చు

**"... ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి"**
– రోమా 10:15

ప్రతి క్రైస్తవుడు సువార్త పనిలో నిమగ్నమై స్మార్ట్‌గా సమాజంలో సంచరించుట ఎంత మేలు, ఎంత మనోహరం!!

# విగ్రహారాధన



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

విగ్రహారాధన పాపము; కాబట్టి నీ హృదయములో నుండి విగ్రహారాధనను తొలగించుకోవాలి. విగ్రహారాధన అంటే పోతపోసి చెక్కబడిన ప్రతిమలను పూజించడము మాత్రమే కాదు గాని దేవుని కంటె ఎక్కువగా నీవు దేనిని ప్రేమించినా అది నీకు విగ్రహమైపోతుంది. దేవునికి ఇవ్వవలసిన స్థానమును మరి దేనికిచ్చినా అది విగ్రహారాధనగా మారిపోతుంది. నీ దేహము దేవుని ఆలయముగా పరిశుద్ధాత్మకు నిలయముగా ఉండాలి. నీ హృదయములో ఏ విగ్రహమున్నా నీ దేహము, హృదయము అపవిత్రమవుతుంది. దేవుడు రోషముగల దేవుడు. నీవు విగ్రహారాధన చేస్తే ఆయన ద్వేషిస్తాడు. ధర్మశాస్త్రములోని పది ఆజ్ఞలలో 'విగ్రహారాధన చేయకూడదు' అనేది ప్రధానమైన ఆజ్ఞయై యున్నది. ఆజ్ఞాతిక్రమము పాపమైపోతుంది. దేవుని ఉగ్రతకు గురౌతారు.

*"నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు. వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యి తరములవరకు కరుణించువాడనై యున్నాను' '- నిర్గమకాం. 20:3-6.*

నెబుకద్నెజరు రాజు బంగారు ప్రతిమను చేయించి దానికి సాగిలపడి నమస్కరించాలని ఆజ్ఞ జారీ చేసినప్పుడు షద్రకును, మేషాకును, అబెద్నెగోయు రాజుతో - మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండము నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు. ఒకవేళ రక్షింపకపోయినను రాజా, నీ దేవతలను మేము పూజింపము; నీవు నిలువపెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కారము చేయము. నీకు ప్రత్యుత్తరమియ్యవలసిన అవసరము మాకు లేదని ధైర్యముగా చెపుతున్నారు. ఎంత నిష్టకలిగియున్నారు. అలాగే దానియేలు రాజాజ్ఞకు వ్యతిరేకంగా అనుదినము ముమ్మారు మోకాళ్లూని, తన యింటి పైగది కిటికీలు యెరూషలేము తట్టు తెరువబడియుండగా తన దేవునికి ప్రార్థన చేయుచు స్తుతించాడు. రాజుయొక్క ఆజ్ఞను తిరస్కరిస్తే శిక్ష పడుతుంది. సింహముల బోనులో పడవేస్తారని తెలిసినా దేవునికే ప్రాధాన్యతనిచ్చాడు. ఎంతో నిష్టకలిగి పట్టుదలతో జీవముగల దేవుని సేవించారు.. విగ్రహాలను నిలిపి వాటిని పూజించిన రాజులు పతనమైపోయారు. దేవుడే సకల ఘనతకు యోగ్యుడు. ఆయనే పూజార్హుడు. స్తుతికి పాత్రుడు, ఆరాధనకు యోగ్యుడు. ఆయనకే సాగిలపడి నమస్కరించాలి. విగ్రహాలకు మనుష్యులకు సాగిలపడకూడదు.

పౌలు భక్తుడు - లుస్త్రలో పుట్టినది మొదలుకొని కుంటివాడైన ఒకని స్వస్థపరచినప్పుడు ప్రజలు అపొస్తలులు మనుష్య రూపములో వచ్చిన దేవతలని వారికి బలి అర్పించాలనుకుంటారు. అప్పుడు పౌలు, బర్నబాలు తమ వస్త్రములు చింపుకొని మేమును మీ వంటి స్వభావము గల నరులమే; మీరు మమ్మును పూజించకుండ వ్యర్థమైన వాటన్నిటిని విడచి సమస్తమును సృజించిన జీవముగల దేవుని వైపు తిరుగవలెను అని చెపుతారు (అపొ.కా.14:7-15).

*"మీరు ఈ వ్యర్థమైనవాటిని విడిచిపెట్టి, ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెను."*

*- అపొ.కా.14:15*

నీవు దేవునిగాక ఎవరిని పూజించినా అది విగ్రహారాధనే అవుతుంది. దేవుని కంటె ఎక్కువగా నీ కుటుంబమును, పిల్లలను, భర్త లేదా భార్యను ప్రేమించినా, లేకుంటే ఇతర వ్యక్తులను దేవునితో సమానముగా ఎంచినా నీకున్న ధనమును ప్రేమించినా అవన్ని నీకు విగ్రహములుగా అయిపోతాయి. దేవుడు విగ్రహారాధికులను ద్వేషిస్తాడు. అందుకే నీ పూర్ణహృదయముతో పూర్ణమనస్సుతో దేవునినే ప్రేమించాలి. ఆయననే పూజించాలి.

*"నరపుత్రుడా, యీ మనుష్యులు తమ హృదయములలో విగ్రహములనే నిలుపుకొని దోషము పుట్టించు అభ్యంతర మును తమ యెదుటనే పెట్టుకొని యున్నారు, వీరు నాయొద్ద ఏమైన విచారణచేయదగునా?" - యెహెజ్కేలు 14:3*

నీ హృదయములో విగ్రహములు పెట్టుకొని దోషము పుట్టించు అభ్యంతరములు కలిగియుండి దేవునికి ప్రార్థన చేస్తే, దేవునియొద్ద విచారణ చేస్తే దేవుడు నీ ప్రార్థన అంగీకరించడు. ఆయన రోషముగల దేవుడు. లోకము, దాని ఆశ గతించిపోతుంది గాని దేవుని చిత్తము జరిగించువారు నిరంతరము నిలిచియుంటారు.

*"నా జనులు రెండు నేరములు చేసియున్నారు. జీవజలముల ఊటనైన నన్ను విడిచియున్నారు. తమ కొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్లు నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు;"*

*- యిర్మీయా 2:13*

జీవజలముల ఊటయైన దేవుని విసర్జించి తమ కొరకు నీళ్లు నిలువని బద్ధలైన తొట్లను తొలిపించుకొని నా జనులు నేరము చేసారని దేవుడైన యెహోవా సెలవిస్తున్నాడు. జీవముగల దేవుని విడచి నరులను ఆశ్రయిస్తున్నారు. వారు శాపగ్రస్తులని దేవుడంటున్నాడు. దేవుడే నీకాశ్రయముగా ఉండాలి. ఆయననే నమ్ముకోవాలి.

*"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నరులను ఆశ్రయించి శరీరులను తనకాధారముగా చేసికొనుచు తన హృదయమును యెహోవామీదనుండి తొలగించుకొనువాడు శాపగ్రస్తుడు. వాడు ఎడారిలోని అరుహావృక్షమువలె ఉండును; మేలు వచ్చినప్పుడు అది వానికి కనబడదు. వాడు అడవిలో కాలిన నేలయందును నిర్జనమైన చవిటి భూమియందును నివసించును." - యిర్మీయా 17:5,6*

ఇశ్రాయేలు ప్రజలు తరచూ పాపము చేస్తూనే ఉన్నారు. దేవుడు చేసిన ఉపకారములు వెంట వెంటనే మర్చిపోతు శ్రమరాగానే జీవముగల దేవుని విడచి విగ్రహముల తట్టు తిరుగుతూ విగ్రహములను పూజిస్తున్నారు. దేవుడు వారి యొద్దకు ప్రవక్తలను పంపినప్పుడు ఇశ్రాయేలీయులు వారి మాటలు వినక వారిని హింసించారు; చంపివేశారు. దేవుడు అవిధేయులైన ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతికి అప్పగించాడు. వారి దేశమును, ధ్వంసము చేసాడు. మందిరమును తగులబెట్టాడు, యెరూషలేము ప్రాకారములను పడగొట్టాడు. ప్రజలు ఖడ్గముతో చంపబడ్డారు; శేషించిన జనులను బబులోనుకు చెరగొనిపోయారు. దేవుడు తన సేవకులను నిలబెట్టి దైవవాక్కులు వినిపించినప్పుడు నీలోనున్న పాపమును సరిచేసువాలి. పశ్చాత్తాప హృదయంతో ప్రార్థించినప్పుడు దేవుడు కనికరిస్తాడు.

*"యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచినయెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమును మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింపకోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను."*

*- యెహోషువ 24:15*

నేనును నా యింటివారును యెహోవాను సేవించాలనే ఆశ, పట్టుదల నీలో ఉండి ప్రార్థన చేస్తే దేవుడు తప్పకుండ నెరవేరుస్తాడు. జీవముగల దేవుని ఆరాధించే సర్వ స్వాతంత్ర్యము కలిగియుండి నీవు అన్యుల పద్ధతులను ఆచరిస్తే దేవుని శిక్షవస్తుంది.

*"మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్నవారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు."*

*- 1 యోహాను 5:20*

మనము తండ్రియైన దేవుని తెలుసుకోవాలంటే, చూడాలంటే యేసు ప్రభువే మార్గమైయున్నాడు. తండ్రియైన దేవుడు సత్యవంతుడు, ప్రేమా స్వరూపి అని తెలియజేయడానికి దేవుని కుమారుడైన యేసుక్రీస్తు భూలోకమునకు వచ్చాడు. ఆయనే మార్గము, సత్యము, జీవమునై యున్నాడు. నిజమైన దేవుడు నిత్యజీవమునై యున్నాడు కాబట్టి దేవుని గూర్చిన అనుభవజ్ఞానము కలిగిన మనము విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా నడుచుకోవాలి.

*"చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి." - 1 యోహాను 5:21*

*"విగ్రహసంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపినదానిని, రక్తమును విసర్జించవలెను."*

*- అపొ.కా.15:20*

*"అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు. దయ్యములకే అర్పించుచున్నారని చెప్పుచున్నాను. మీరు దయ్యములతో పాలివారవుట నాకిష్టము లేదు. మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగనేరరు; ప్రభువు బల్లమీద ఉన్న దానిలోను దయ్యముల బల్లమీద ఉన్నదాలోను కూడ పాలుపొంద నేరరు. ప్రభువునకు రోషము పుట్టించెదమా? ఆయన కంటె మనము బలవంతులమా?"*

*- 1 కొరింథీ.10:20-22*

విగ్రహార్పితమైనది తినువాడు దయ్యములతో పాలివాడవుతాడని పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు వ్రాస్తున్నాడు. విగ్రహముల జోలికి పోయి విగ్రహార్పితమైనది తినినయెడల ప్రభువుకు రోషము పుట్టించినవారమవుతాము కాబట్టి విగ్రహముల జోలికి పోకూడదు. విగ్రహార్పితమైనది తినకూడదు.

*"మాకు కాదు, యెహోవా మాకు కాదు. నీ కృపాసత్యములను బట్టి నీ నామమునకే మహిమ కలుగును గాక. - వారి దేవుడేడి అని అన్యజనులెందుకు చెప్పుకొందురు? మా దేవుడు ఆకాశమందున్నాడు. తన కిచ్ఛవచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు. వారి విగ్రహములు వెండి బంగారువి అవి మనుష్యుల చేతిపనులు వాటికి నోరుండియు పలుకవు. కన్నులుండియు చూడవు. చెవులుండియు వినవు. ముక్కులుండియు వాసనచూడవు. చేతులుండియు ముట్టుకొనవు. పాదములుండియు నడువవు. గొంతుకతో మాటలాడవు. వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచు వారందరును వాటివంటివారై యున్నారు." - కీర్తన 115:1-8*

మనము జీవముగల దేవుని ఆరాధిస్తున్నాము. ఆ జీవము నీలోనుండి ఇతరులకు ప్రవహించాలి. నీవు అన్యజనుల ఆచారములను ఆచరింపకూడదు. విగ్రహములు పూజించేవారిని దేవుడు ద్వేషిస్తాడు. అట్టివారు శాపగ్రస్తులై పోతారు.

*"అబ్రాహాముకును నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబీకులు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి ఇతర దేవతలను పూజించిరి." - యెహోషువ 24:2*

అబ్రాహాము తండ్రి తెరహు అన్యదేవతలను పూజించేవాడు. కాని అబ్రాహాము జీవముగల దేవుడైన యెహోవాను సేవిస్తానని తీర్మానించుకున్నాడు. అప్పుడు దేవుడు అబ్రాహామును ఎంతో ఆశీర్వదించాడు (ఆది.కాం.12:1-3). అందుకే రెండు తలంపుల మధ్య తడబడకూడదు. విగ్రహారాధన ఉన్నచోట నీటికి, ఆహారమునకు ధాన్యమునకు కరవు ఉంటుంది. ప్రజలు రోగములచేత పీడింపబడతారు. కాబట్టి నిజదేవుని యెరిగియున్న నీవు రోజుకు ఒక్కరికైనా సత్యసువార్తను అందించాలనే పట్టుదల కలిగియుండాలి.

*"నీళ్లకు ఎద్దడి తగులును అవి ఇంకిపోవును. అది చెక్కబడిన విగ్రహములుగల దేశము. జనులు భీకరప్రతిమలనుబట్టి పిచ్చిచేష్టలు చేయుదురు."*

*- యిర్మీయా 50:38*

*"నిన్ను విసర్జించువారు నశించెదరు. నిన్ను విడిచి వ్యభిచరించువారినందరిని నీవు సంహరించెదవు. నాకైతే దేవుని పొందు ధన్యకరము. నీ సర్వకార్యములను నేను తెలియజేయునట్లు నేను ప్రభువైన యెహోవా శరణుజొచ్చియున్నాను." - కీర్తన 73:27,28*

జీవముగల దేవుని విడిచి అన్యదేవతలను అనుసరిస్తు విగ్రహారాధన చేస్తే వ్యభిచారముతో సమానము. నిజదేవుని విసర్జించేవారిని దేవుడు సంహరిస్తాడు; నాకైతే నా దేవుని పొందు ధన్యకరమని కీర్తనకారుడంటున్నాడు. దేవునినే ఆశ్రయించి ఆయన రెక్కల క్రిందకు రావాలి. నీ సర్వకార్యములలో దేవుని శరణువేడుకోవాలి.

అహరోను పోతదూడను చేసినప్పుడు ఇశ్రాయేలు ప్రజలందరు దాని యెదుట నాట్యమాడుతు ఆ బంగారు ప్రతిమనే తమకు దేవుడని ఆనందముతో గంతులు వేస్తు దాని యెదుట సాగిలపడినందుకు యెహోవా కోపాగ్ని వారిమీద రగులుకొని మూడువేల మంది సంహరింపబడ్డారు. దేవునిచేత రాజుగా అభిషేకింపబడిన సౌలు దేవుని యొద్ద విచారణ చేయక కర్ణపిశాచముల యొద్ద విచారణ చేయడానికి ప్రయత్నించినందున సౌలు హతమయ్యాడు. నేడు కొందరు క్రైస్తవులు కూడ ఇలా చేయడము ఎంత సిగ్గుచేటు. జీవముగల నిజ దేవుని విడచి మంత్ర తంత్రముల తట్టు, శకునగాండ్ర తట్టు, జాతకము చెప్పేవారి తట్టు తిరుగుతున్నారు. అట్టివారు నశించిపోతారు జాగ్రత్త! యెహోవాను విడచి వేరొకని అనుసరించువారికి శ్రమలు విస్తరిస్తాయి. శాపగ్రస్తుడవైపోతావు. కొందరు చిలుక జోస్యము చెప్పేవారిని ఇంటిలోకి పిలిచి చేతులు చూపిస్తారు. యేసుక్రీస్తు తన విలువైన రక్తము నీ కొరకు చిందించి నీ కొరకు ప్రాణము పెట్టి నిన్ను రక్షించుకున్నది వ్యర్థమైన వాటిని అనుసరించడానికి కాదు. చిలుక జోష్యము ఏమి చెబుతుందో వినటానికెంత ధైర్యము? పరిశుద్ధ గ్రంథము ఏమి చెబుతుందో వినాలి. నీ చేతులు, నీ కన్నులు, ఆకాశమందు ఆసీనుడైన దేవుని తట్టు ఎత్తాలి. నీవు చేతులెత్తుట సాయంకాల నైవేద్యమువలె ఉండాలి. జీవజలపు ఊట అయిన దేవుని యొద్ద మోకరించి ప్రార్థించాలి. దేవునియందే విశ్వాసముంచాలి.

*"అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే. అయితే వారిలో ఎక్కువ మంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి. వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతరములుగా ఉన్నవి. - జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి, ఆడుటకు లేచిరి. అని వ్రాయబడినట్లు వారిలో కొందరివలె మీరు విగ్రహారాధికులై యుండకుడి."*

*- 1 కొరింథీ. 10:4-7*

విగ్రహారాధికులై యుంటే దేవుని ఉగ్రత నుండి తప్పించుకోలేరు. కాబట్టి దేవునియందు భయభక్తులు కలిగి ఆయననే సేవించాలి. ఆయనే పూజార్హుడు, ఆరాధనకు యోగ్యుడు. కాబట్టి విగ్రహారాధన చేయకూడదు.

*"కాబట్టి నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి." - 1 కొరింథీ. 10:14*

విగ్రహముల వలన అపవిత్ర కలుగుతుంది. కరవు, దారిద్ర్యము, నీటి ఎద్దడి, తెగుళ్లు, విగ్రహారాధన వలన కలుగుతాయి. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే జనులు ఆకాశమును అంటే రీతిగా విగ్రహములను చేసికొని వాటిముందు పిచ్చిచేష్టలు చేస్తున్నారు. అందుకే నీటి ఎద్దడి ఏర్పడి నీరు కలుషితమై రోగములు తెగుళ్లు పుట్టుకొస్తున్నాయి. కావున దేవుని ఉగ్రత నుండి తప్పింపబడాలని దేశము కొరకు ప్రార్థించాలి.

*"మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయముకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు - నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలైయుందురు. కావును మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైనదానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును. మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు."*

*- 2 కొరింథీ. 6:14-18*

రక్షింపబడిన మనము దేవుని ప్రజలమై యున్నాము. ఆయన మన మధ్య సంచరిస్తున్నాడు. దేవుడు మనకు తండ్రియైయున్నాడు. మనము కుమారులు కుమార్తెలునై యున్నాము. అందుకే మన అణువణువు దేవుని శక్తితో నింపబడాలని ప్రార్థించాలి. ఆయన జీవము మనలో ఉండాలి. మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము. విగ్రహారాధనకు దూరముగా ఉండాలి. అవిశ్వాసులతో జోడుగా ఉండకూడదు.

*"సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి."*

*- హెబ్రీ 3:12*

జీవముగల దేవుని విడచిపోయే దుష్టహృదయము మనలో ఉండకుండ కాపాడుమని ప్రార్థించాలి. ప్రత్యేకింపబడిన జనాంగమై ఉండాలి. ఒకవేళ విగ్రహముల వలన ఏదైనా అపవిత్రత కలిగితే పవిత్రపరచుమని ప్రార్థించాలి.

*"మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ శుద్ధజలము చల్లుదును. మీ విగ్రహములవలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను."*

*- యెహెజ్కేలు 36:25-27*

దేవుడు మన అపవిత్రత యావత్తు తీసివేసి పరిశుద్ధపరచి నూతన హృదయమునిస్తాడు. పరిశుద్ధాత్మ చేత నింపి ఆయన ఆజ్ఞలు, కట్టడలు అనుసరించువారిగా చేస్తాడు. దేవుని వాగ్దానములన్నిటికి వారసుడవైపోతావు. వాక్యము ధ్యానిస్తున్న నీలో ఏవైన విగ్రహములుంటే తొలగించుకోవాలి. దేవునికంటే ఎక్కువగా దేనినీ ప్రేమించకూడదు. దేవునికి కోపము పుట్టించకూడదు. నీ పూర్ణ హృదయముతో పూర్ణాత్మతో దేవునినే ప్రేమించాలి. ఆయననే ఆరాధించాలి. ఆయననే సేవించాలి. విగ్రహారాధన పాపము కాబట్టి తొలగించుకోవాలి.

కానాన్ ప్రార్ధనా మందిరం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

# పాస్టర్స్, ఇవాంజిలిస్ట్స్, ఎల్డర్స్ ఫెలోషిప్


రెవ.జార్జిబాబు


రెవ.అనిల్ పాల్


పాస్టర్ డేవిడ్ పాల్

కంచరపాలెం, విశాఖపట్నం : పాస్టర్స్, ఇవాంజి లిస్ట్స్, ఎల్డర్స్ ఫెలోషిప్ స్థానిక కంచర పాలెంలోగల కానాన్ ప్రార్ధనా మందిరం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. వాక్యమందించేందుకు రెవ.జార్జిబాబు, ముఖ్య అతిథిగా సియంజెఎసి అధ్యక్షులు రెవ.అనిల్‌పాల్ మరియు స్థానిక నాయకులు, కాపర్లు మరియు విశ్వాసులు ఈ ఫెలోషిప్‌లో పాల్గొన్నారు.

ఫెలోషిప్ అనంతరం కానాన్ ప్రార్ధనా మందిరం సంఘ కాపరి డేవిడ్‌పాల్ పాయకరావు పేటకు చెందిన సామ్యూల్‌రాజు సంఘానికి కావలసిన ఫ్యాన్లు తదితర ఎలక్ట్రికల్ వస్తువులను కానాన్ ప్రార్ధనా మందిరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయమందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.వి.రమణ(బోయాజు), ఆకుల సుందర్, కోనేరు సియోను కుమారి, వాసుపల్లి వాసుదేవ్ తదితరులు తమవంతు సహాయం పాస్టర్ సామ్యూల్‌రాజు సంఘానికి అందించారు. అనంతరం అందరికీ ప్రేమవిందు ఏర్పాటుచేసారు పాస్టర్ డేవిడ్‌పాల్.


పాయకరావు పేట పాస్టర్ సామ్యూల్ రాజుకు సంఘానికి అవసరమైన వస్తువులను అందిస్తున్న పాస్టర్ డేవిడ్‌పాల్ కుటుంబం, రెవ.అనిల్ పాల్ మరియు తదితరులు.

విశాఖ జిల్లా అడ్డురోడ్డులో జరిగిన రెవ.బిజెవి ప్రసాద్ గారి

# ఆశీర్వాద కూటమి (8వ, జ్ఞాపకార్థ కూటమి)

పూర్తి వివరాలు వచ్చే 'క్రైస్తవనాడు' పేపర్లో!




రెవ.డా.బి.డి.కిరణ్ కుమార్



దేవుని వాక్యంతోబాటు బిజెవి గారి జ్ఞాపకాలను పంచుకుంటున్న క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ ఎం.మోహనరావు (విశాఖ)

## సంఘాల్లో దీవెనలు తక్కువ అవడానికి కారణం?



నేటి దినాల్లో బోధకులు పిలవబడుతున్నారు.. బోధిస్తున్నారు. పిలుస్తారు కాబట్టే వీరు వెళ్లి బోధిస్తే వింటున్నారు. అలానే అనేకచోట్ల జరుగుతుంది. అందువల్లే సంఘాలకు దీవెనలు ఆలస్యమౌతుంటాయి. అలా కాకుండా దేవుడు వారికేమి చెప్పమన్నాడు అని నేను (భోధకులు), దేవుడు మాకేమి చెబుతాడోయని పిలిచేవారు భావిస్తూ.. భయభక్తులతో విని ఆచరిస్తే అందరికీ ఆశీర్వాదాలొస్తాయి.

రెవ.డా. డి.ఎస్.ఎన్.రాజు, గ్రేస్ ఫెలోఫిప్, గాజువాక, విశాఖపట్నం.

Living Word
Theological College

# LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL



నేడు సంఘాల్లో ముఖ్యంగా గమనించాల్సింది ఏది దైవాత్మ? మరేది దైవాత్మ ముసుగేసుకున్న దురాత్మ?

..............................

వ్యవసాయంలాంటి సేవను వ్యాపారంగా మార్చేస్తున్న సేవకులను చూడాల్సిరావడం మన ధౌర్భాగ్యం. కనీసం ఇప్పట్నుంచైనా యేసులా **'తండ్రి ఇల్లును వ్యాపారపు ఇల్లునుంచి వ్యవసాయపు ఇల్లుగా'** మార్చాల్సిన అవసరం మనందరిపైనా ఉందని గుర్తిద్దాం.. ముందుకెల్దాం.

**– బ్రదర్ సామ్యూల్ తాటికొండ,** విశాఖ.

MARANATHA THEOLOGICAL SEMINARY
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరి
హైదరాబాదు - HYDERABAD



Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary

Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam

Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| | | |
|---|---|---|
| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |

(Accredited by CFNABS - USA)


MTS Students 2016 - 2017


MTS Faculty


MTS Library

- Admissions are in Progress
- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

Painting Embroidery Computer Tailoring

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.